

సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

డిసెంబర్ 1,2 తేదీలలో జరిగే సిపిఎం తిరుపతి జిల్లా ప్రప్రథమ మహా సభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కందారపు మురళి పిలుపునిచ్చారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవన్ లో సోమవారం సీపీఎం శ్రీకాళహస్తి ప్రాంతీయ ముఖ్యనేతల సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా కందారపు మురళి హాజరై ప్రసంగించారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాల విధానాలు ప్రజా వ్యతిరేకంగా ఉన్నాయని విమర్శించారు. పాలక ప్రభుత్వాల వైఫల్యాన్ని ఎండగట్టేందుకు జిల్లా మహాసభల వేదికగా భవిష్యత్తు పోరాటాలకు కార్యాచరణ సిద్ధం చేయడం జరుగుతుందని వివరించారు. రాష్ట్ర ముఖ్య నాయకులు కూడా సభలకు హాజరవుతారని తెలిపారు. సీపీఎం నేతలు అంగేరి పుల్లయ్య, దాసరి జనార్ధన్, గంధం మణి, పెనగడం గురవయ్య, వెంకటేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అనుభవ భూములని నిరూపించాలి

కళత్తూరు రైతులతో కలెక్టర్ సమీక్ష

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

మూడు దశాబ్దాలుగా వ్యవసాయం చేసుకుంటున్నామని, తమ అనుభవంలో ఉందని రైతులు రుజువులు చూపాలని కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ ఆదేశించారు. రెండు రోజుల క్రితం తాము సాగు చేసుకుంటున్న భూములకు అనుభవ పట్టాలివ్వాలని దళిత యువకులు సెల్ టవర్ ఎక్కి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. తాజాగా సోమవారం రాత్రి పెట్రోల్ పోసుకుని తమ భూముల్లో సాగు చేసుకునే అవకాశం కల్పించాలని ప్రాధేయపడుతూ మరోసారి కొంతమంది మహిళా రైతులు ఆత్మహత్యా ప్రయత్నం చేశారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ ఈ భూములకు సంబంధించి కళత్తూరు రైతులతో మంగళవారం మాట్లాడారు.కళత్తూరు రైతులు చెబుతున్నట్లుగా మూడు దశాబ్దాలుగా అనుభవంలో ఉంటే సంబంధిత రైతులు ఆర్ఒఎఫ్ఆర్ కింద దరఖాస్తులు సమర్పిస్తే పరిశీలిస్తామన్నారు. వీటిపై సంబంధిత నివేదికలను తయారు చేసి ప్రభుత్వానికి పంపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ, అటవీ భూములను ఆక్రమించుకుని, వ్యవసాయం చేయడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. కలెక్టరేట్‌లోని విసిహాలులో ఆదవరం రిజర్వు ఫారెస్టు పరిధిలో ఆక్రమణకు గురైన అటవీ భూములపై కెవిబిపురం మండలం కళత్తూరు గ్రామ రైతులతో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, డిఎఫ్ఒ, సబ్ డిఎఫ్ఒ, ఆర్‌డిఒలతో సమావేశం నిర్వహించారు. జేసీ శుభం బన్సల్ మాట్లాడుతూ గతంలో రెవెన్యూ భూముల్లో వ్యవసాయం చేసుకునేవారికి డికెటి పట్టాలు ఇచ్చామని, అందులో వ్యవసాయం చేసుకుంటే ఎటువంటి అభ్యంతరాలు లేవన్నారు. కళత్తూరు గ్రామ రైతులు అటవీ ప్రాంతంలో దాదాపు 30 ఎకరాల్లో పంటలు వేశారని తమ దృష్టికి వచ్చిందని, రైతులు నష్టపోకూడదనే ఉద్దేశ్యంతో ఒక పంటను సాగు చేసుకోడానికి మాత్రమే అనుమతి ఇస్తున్నామన్నారు. తిరిగి ఎటువంటి పంటలు వేయరాదన్నారు.

ఉచితం పేరుతో ఇసుక దిబ్బలు మాయం

రాత్రుల్లో ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లు

'స్వర్ణ'ముఖి... 'మాయ'గాళ్లు

ప్రజాశక్తి - పెళ్లకూరు

పెళ్లకూరు మండలంలో ఇసుక మాఫియా రాత్రి పగలు తేడా లేకుండా పెట్రేగిపోతుంది. స్థానిక అవసరాల పేరిట గోరంత అవసరానికి కొండంత ఇసుకను బయట ప్రాంతాలకు తరలిస్తున్నా, సంబంధిత అధికారులు తనకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. పెళ్లకూరు మండలం శ్రీకాళహస్తి కి ఆరు కిలోమీటర్ల నుండి నాయుడుపేట వరకు సుమారు 30 కిలోమీటర్లు మేరా స్వర్ణముఖి నది ఉంది. స్వర్ణముఖి నదిలో ఎక్కడా లేని విధంగా ఇసుక దిబ్బలు అధికంగా ఉండి, నదికి ఇరువైపులా ఉన్న గ్రామాలు వందలకొద్దీ మోటార్ పంపుసెట్లతో వేల ఎకరాలు పంట పండించుకుంటున్నారు అంతేకాకుండా ఎన్నో వందల గ్రామాలకు తాగునీటికి ఈ స్వర్ణముఖి నది నుండి పంపుసెట్లు ద్వారా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఈ ఇసుకను తరలించడం వల్ల నీటిమట్టం తగ్గిపోయి తాగునీరు కూడా దొరకదని స్థానిక ప్రజలు వాపోతున్నా పట్టించుకున్న నాయకులు గానీ, అధికారులు గానీ కరువయ్యారు.

ఒకప్పుడు స్థానిక అవసరాలకు మాత్రమే స్వర్ణముఖి నది నుండి ఇసుకను తీసేవారు. ప్రస్తుతం ఇదే వ్యాపారంగా ఇతర ప్రాంతాలకు, ఇతర రాష్ట్రాలకు తరలించి లక్షలు గడిస్తున్నారు. ప్రస్తుతం ఇసుక బదులు ఎక్కడ చూసినా దర్భా, గడ్డితో స్వర్ణముఖి దర్శనమిస్తుంది. ఈ దోపిడీని అడ్డుకోలేక కొంతమంది రైతులు, ప్రజలు హైకోర్టును ఆశ్రయించి 'స్టే' తెచ్చుకున్నారు. అలాంటి వాటిలో కప్ప గుంట కండ్రిగ , దిరసన మాల, పెన్నేపల్లి, తాల్వాయిపాడు మొదలైన గ్రామాల వారు ఉన్నారు. రైతులకు సంబంధించి వందల కొద్ది వ్యవసాయ పంప్ సెట్లు , తాగునీటి సరఫరా ఉన్నా పట్టించుకోకుండా అక్రమ రవాణాను అడ్డుకునే వారే కరువయ్యారు. ఇసుక ఫ్రీ అనడంతో రకరకాల మాఫియాలు ఇసుక వైపు కన్నేయడంతో గ్రామానికి రెండు మూడు ట్రాక్టర్లు ఉన్న పరిస్థితి పోయి పదుల సంఖ్యలో తీయడం ప్రారంభమైంది . ఈ విధానాన్ని అడ్డుకోకపోతే రాబోయే తరాలకు సాగునీరు, తాగునీరు అందక ఎడారి ప్రాంతంగా మారిపోతుందని పర్యావరణ ప్రేమికులు, మేధావులు హెచ్చరిస్తున్నారు. పెన్నేపల్లి, తాల్వాయిపాడు గ్రామాలవద్ద ఇసుక తరలించకూడదని హైకోర్టు ఉత్తర్వులు ఉన్నప్పటికీ, కోర్టు ఉత్తర్వులు సహితం కాపాడలేని అధికార యంత్రాంగం తయారయ్యింది. రాత్రిపూట ఒక్కొక్క ప్రాంతంలో పదులుకొద్ది ట్రాక్టర్లతో ఇసుకను వారి కళ్ళముందే ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నా సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారు. కొన్నిచోట్ల డంపింగ్ చేసి టిప్పర్లతో ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నట్లు సమాచారం. ఇకనైనా అధికార యంత్రాంగం మేల్కొని పర్యావరణాన్ని కాపాడతారో లేదో వేచి చూడాల్సిందే.

తిరుపతి ఎంపి మద్దిల గురుమూర్తి చొరవ

ఇరకం దీవి విద్యార్థులు హర్షం

పాత మరబోట్లకు 'కొత్త ఇంజిన్లు' ప్రయాణ సమస్యకు పరిష్కారం

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి చొరవతో ఇరకం విద్యార్థుల ప్రయాణ సమస్యకు పరిష్కారం లభించింది. తిరుపతి పార్లమెంట్ పరిధిలోని సూళ్లూరుపేట నియోజకవర్గ పరిధిలోని తడ మండలం ఇరకం దీవి నుంచి నిత్యం విద్యార్థులు మర పడవల ద్వారా బీవీపాలెం పాఠశాలకు 40 మంది తెలుగు విద్యార్థులు, అలాగే సున్నాంబుకులం పాఠశాలకు 100 మంది తమిళ విద్యార్థులు ప్రయాణిస్తుంటారు. గమ్యం చేరడానికి సుమారు గంటపాటు ప్రయాణం చేయాల్సి వుంటుంది.అయితే విద్యార్థులు ప్రయాణించే బోట్లు పాతబడ్డాయి. దీంతో ఆ ఇంజన్లు ప్రయాణం మధ్యలో మొరాయిస్తుండడంతో విద్యార్థులతో పాటు వాళ్ల తల్లిదండ్రుల్లో భయాందోళనలు నెలకొన్నాయి. ఈ సమస్యను స్థానిక ప్రజాప్రతినిధులు తిరుపతి ఎంపీ డాక్టర్ గురుమూర్తి దష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఆయన స్పందించి, సమస్యను తిరుపతి కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ దష్టికి తీసుకెళ్లారు. జిల్లా కలెక్టర్ వెంటనే సానుకూలంగా స్పందించి, రెండు బోట్లకు కొత్త ఇంజన్లు కొనుగోలుకు నిధులు మంజూరు చేశారు. మరబోట్లకు కొత్త ఇంజన్లు అమర్చడంతో విద్యార్థులు ధైర్యంగా ప్రయాణిస్తున్నారు. సమస్యపై వెంటనే స్పందించిన తిరుపతి ఎంపీ డాక్టర్ గురుమూర్తి , కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్‌లకు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ధన్యవాదాలు చెప్పారు.

ఇరకం దీవినుంచి పాఠశాలకు వెళ్లివస్తున్న చిన్నారులు

18న తిరుపతిలో కార్తీక దీపోత్సవం

ప్రజాశక్తి - తిరుమల

కార్తీక మాసాన్ని పురస్కరించుకుని టిటిడి ఆధ్వర్యంలో నవంబరు 18వ తేదీన తిరుపతిలోని టిటిడి పరిపాలనా భవనం మైదానంలో కార్తీక దీపోత్సవం జరగనుంది. సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు జరగనున్న ఈ కార్యక్రమాన్ని శ్రీ వెంకటేశ్వర భక్తి ఛానల్ ప్రత్యక్ష ప్రసారం చేయనుంది. ఇందుకోసం పరిపాలన మైదానంలో కార్తీక దీపోత్సవాలు నిర్వహించేందుకు టిటిడి విస్తత ఏర్పాట్లు చేపడుతోంది.

17న తిరుమలలో కార్తీక వనభోజనం

ప్రజాశక్తి -తిరుమల

కార్తీక వనభోజన కార్యక్రమం నవంబరు 17వ తేదీన ఆదివారం తిరుమలలోని గోగర్భం సమీపంలో గల పార్వేటమండపంలో జరగనుంది. ఉదయం 8.30 గంటలకు శ్రీ మలయప్పస్వామివారు చిన్న గజ వాహనంపై, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లు పల్లకీపై ఆలయం నుంచి ఊరేగింపుగా బయల్దేరి ఉదయం 10 గంటలకు పార్వేటమండపానికి వేంచేపు చేస్తారు. ఉదయం 11 నుండి 12 గంటల వరకు స్వామి, అమ్మవార్లకు స్నపనతిరుమంజనం నిర్వహిసారు. ఈ సందర్భంగా పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు తదితర సుగంధ ద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేస్తారు. ఆ తరువాత కార్తీక వనభోజన కార్యక్రమం నిర్వహిస్తారు. కార్తీక వనభోజనం కారణంగా శ్రీవారి అలయంలో కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకారసేవలను టీటీడీ రద్దు చేసింది.

ఆచార్య సుధాకరయ్యకు రామానుజన్ అవార్డు

ప్రజాశక్తి - క్యాంపస్

ఎస్వీయూలోని గణిత విభాగానికి చెందిన ఆచార్య ఏ. సుధాకరయ్యకు ద ఇండియన్ గ్రేటెస్ట్ మ్యాథమెటిషియన్ శ్రీ రామానుజన్ అవార్డు 2024 సంవత్సరానికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఎస్వీయూ రిజిస్ట్రర్ భూపతి నాయుడు ఆయనను అభినందించారు. ఆచార్య సుధాకరయ్య గణిత విభాగంలో 18 పీహెచ్డీలు, 12 ఎంఫిల్ డిగ్రీలు, 116 పబ్లికేషన్లు ప్రచురించారు. అనేక ప్రాజెక్టులను, ఐదు నేషనల్ అవార్డులను, స్టూడెంట్ ప్రోగ్రామ్స్‌లను నిర్వహించారు. ఆరు పుస్తకాలను ప్రచురించి, కొత్త ఫార్ములా సెట్ సిద్ధాంతం నుంచి కనుక్కోవడం జరిగింది.

వరుణ్ తేజ్ ను కలిసిన అంజూరు చక్రధర్

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

ఈనెల 14వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా విడుదల కాబోతున్న మట్కా సినిమా విజయవంతం కావాలంటూ వెంకన్న దర్శనం కోసం తిరుమల వచ్చిన హీరో వరుణ్ తేజ్ ను జనసేనపార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి అంజూరు చక్రధర్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వరుణ్ ను శాలువ, పుష్ప గుచ్ఛం అందజేసి సత్కరించారు. మట్కా సినిమా విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

కలెక్టర్‌ను కలిసిన ఈవో బాపిరెడ్డి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్‌ను శ్రీకాళహస్తీశ్వరాలయ ఈవో బాపిరెడ్డి తిరుపతిలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ముక్కంటి ఈవో గా బాపిరెడ్డి బాధ్యతలు చేపట్టిన అనంతరం మొదటిసారిగా కలెక్టర్‌ను కలిసారు. ఈ సందర్భంగా ఆలయ వ్యవహారాలపై ఇరువురూ చర్చించారు.

జాతీయ స్థాయి గురుదక్షత కార్యక్రమం ప్రారంభం

ప్రజాశక్తి - క్యాంపస్

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోనీ మిషన్ మాలవ్య టీచర్ ట్రైనింగ్ సెంటర్(ఎంఎం టిటిసి) లో నెలరోజుల ఆన్లైన్ జాతీయస్థాయి గురుదక్షత ఫ్యాకల్టీ ఇండక్షన్ కార్యక్రమాన్ని రిజిస్ట్రార్ ఆచార్య మాదాల భూపతి నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో సాంకేతిక విప్లవాల వల్ల విద్యా విధానంలో, విద్య బోధనలో నూతన వరవడులు ఎదురవుతుంటాయని, వాటిని ఆకలింపు చేసుకోవాల్సిన బాధ్యత అధ్యాపకులకు ఉందని అన్నారు. అందుకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత అధ్యాపకులకు ఉన్నందున, ఇలాంటి కార్యక్రమాలను శిక్షణ తీసుకొని బోధనలో దక్షత పెంచుకోవాలన్నారు. వర్సిటీలో ప్రారంభమైన ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా దాదాపు 60 మంది ఆన్లైన్ ద్వారా శిక్షణ పొందుతున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎంటిటిసి డైరెక్టర్ ఆచార్య ఆర్ పి విజయలక్ష్మి, కోర్సు కోఆర్డినేటర్స్ ఆచార్య రాధిక, హేమలత రుద్రమదేవి, సునీత, తదితరులు పాల్గొన్నారు

మతిస్థిమితం లేని చిన్నారి మృతి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

చిన్నారి లహరి (6) ఫైల్‌ఫొటో

కాలువలో పడి మానసిక వికలాంగురాలైన ఓ ఆరేళ్ళ చిన్నారి మృతి చెందిన దుర్ఘటన మంగళవారం తొట్టంబేడు మండలంలోని బసవయ్య పాలెంలో చోటు చేసుకుంది. టూ టౌన్ సీఐ వెంకటేశులు కథనం మేరకు ...పట్టణంలోని బంగారమ్మ కాలనీకి చెందిన ఉపాధ్యాయుడు మధు, కల్పన దంపతుల కుమార్తె లహరి(6) మానసిక వ్యాధితో బాధపడుతోంది. దీంతో లహరిని తొట్టంబేడు మండలంలోని బసవయ్య పాలెంలో ఉన్న భవిత పాఠశాలలో రెండు రోజుల కిందట చేర్పించారు. మంగళవారం యధావిధిగా పాఠశాలకు వెళ్ళింది. ఈ క్రమంలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో లహరి పాఠశాలలో కనిపించలేదు. కంగారుపడ్డ నిర్వాహకులు లహరి ఆచూకీ కోసం చుట్టుపక్కల వెతికి చూశారు. చివరకు టూ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ మేరకు గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులకు పాఠశాలకు సమీపంలోని ఉన్న కాలువలో లహరి విగత జీవిగా కనిపించింది. హుటాహుటిన ఏరియా ఆసుపత్రికి తరలించినా అప్పటికే మృతి చెందినట్లుగా వైద్యులు నిర్ధారించారు. చిన్నారి మతదేహాన్ని తల్లిదండ్రులకు అప్పగించారు. పాఠశాలకు ప్రహరీ గోడ లేని కారణంగా ఈ ఘటన చోటు చేసుకుందని గ్రామస్తులు తెలిపారు.

పాన చెరువుపై అధికారుల సంయుక్త సర్వే

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

తిరుపతి నగర పరిధిలోని తిమ్మినాయుడుపాలెం లెక్కల దాఖల సర్వేనెంబర్ 84లో ఉన్న పాన చెరువు (పాత చిన్న చెరువు) వద్ద మంగళవారం రెవెన్యూ, ఇరిగేషన్ మున్సిపల్ శాఖ అధికారులు సంయుక్తంగా సంయుక్త సర్వేను నిర్వహించారు. పాన చెరువు ఆక్రమణలకు గురవుతున్న నేపథ్యంలో అధికారులు ఈ సర్వేని చేపట్టారు. ప్రధానంగా చెరువు హద్దులను గుర్తించి చుట్టు ప్రహరీ నిర్మాణాన్ని నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. గత ఐదు నెలలకు ముందు సర్వే కోసం ఇరిగేషన్ శాఖ అధికారులు రెవెన్యూ అధికారులను సంప్రదించారు. అయితే సార్వత్రిక ఎన్నికలు రావడంతో హద్దుల గుర్తింపులో ఆలస్యమైంది. ప్రస్తుతం పూర్తి స్థాయిలో చెరువు హద్దులను గుర్తించి ఇరిగేషన్ అధికారులకు తెలియజేశారు. పాన చెరువు 49.40 ఎకరాలలో విస్తరించి ఉంది. పాన చెరువు ఆక్రమణలకు గురికాకుండా ప్రహరీ ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఇరిగేషన్ ఏఈ అనిత తెలియజేశారు. ఈ సర్వేలో అర్బన్ రెవెన్యూ మండల సర్వేయర్ జగదీష్, మున్సిపల్ కార్పొరేషన్ సర్వేయర్ కోటేశ్వరరావు, రెవిన్యూ అధికారులు, విఆర్వోలు వెంకటాచలం, ప్రసాద్ సిబ్బంది పాల్గొన్నారు.

పాన చెరువు వద్ద సంయుక్త సర్వే నిర్వహిస్తున్న అధికారులు

'స్మార్ట్ సిటీ' పనులు త్వరగా పూర్తి చేయండి : కమిషనర్

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

తిరుపతి స్మార్ట్ సిటీ ప్రాజెక్టులో భాగంగా నగరంలో జరుగుతున్న అభివద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. స్మార్ట్ సిటీ లో జరుగుతున్న అభివద్ధి పనుల పురోగతిపై ప్రాజెక్టుల నిర్మాణ కంపెనీ ప్రతినిధులు, స్మార్ట్ సిటీ అధికారులతో మంగళవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.మౌర్య సమీక్షా సమావేశం నిర్వహించారు. నాలుగు మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టు, సిటీ ఆపరేషన్ సెంటర్, ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్, శ్రీనివాస సేతు పనులపై అఫ్కాన్స్, మల్టి లెవల్ కార్ పార్కింగ్ నిర్మాణ సంస్థల ప్రతినిదులు పనుల పురోగతిపై వివరించారు. సిటీ ఆపరేషన్ సెంటర్ పనులు వేగవంతం చేసి ఇచ్చిన గడువు లోపు పూర్తి చేయాలని నిర్మాణ సంస్థ ప్రతినిధులను ఆదేశించారు. ఈ సమావేశంలో సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, స్మార్ట్ సిటీ జనరల్ మేనేజర్ చంద్రమౌళి, ఈ.ఈ.చంద్రశేఖర్, డి.ఈ. లు రాజు, మధు, లలిత, ఏఈకాం ప్రతినిదులు బాలాజీ, అనిల్ పాల్గొన్నారు.

ఉత్తమ వాకర్స్‌కు సన్మానం

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

తిరుపతి అలిపిరి కపిలతీర్థం రోడ్డు నందలి వాకర్స్ ఇంటర్నేషనల్ మాజీ గవర్నర్ ఆర్కాట్ కృష్ణప్రసాద్, దివ్యారామం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 80సంవత్సరాలు పైబడిన వాకర్స్‌కు సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆర్కాట్ కృష్ణప్రసాద్ మాట్లాడుతూ తిరుపతిలోని 15 పార్కులలో దివ్యారామం పార్క్ ఒకటని, ప్రతిరోజూ వాకింగ్ చేస్తూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్న దివ్యారామంలో వయస్సు 80 పైబడిన ఉత్తమ వాకర్స్ డా. సురేష్ , మొగిలప్ప నాయుడు, వెంకరమణ రెడ్డి లను సన్మానించడం చాలా ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దివ్యారామం వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు శేఖర్ రెడ్డి, రమేష్ రెడ్డి, ఆదం దశరథరామి రెడ్డి, హేమచంద్ , ఎల్లయ్య , డా. నారప్ప రెడ్డి ,రామచంద్ర రెడ్డి , పతంజలి యోగ సమితి నాయకులు కైలాష్ సింగ్ , ఓటరు కృష్ణ, శేషాద్రి తదితరులు పాల్గొన్నారు

80 వయస్సు పైబడిన వాకర్లను సత్కరిస్తున్న ఆర్కాట్ కృష్ణప్రసాద్

తిరుమలలో సూపర్వైజర్‌ను కొట్టిన...

హెల్త్ అధికారిపై చర్యలు తీసుకోవాలి : సిఐటియు

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

తిరుమలలో నాలుగో వార్డులో హెల్త్ విభాగంలో పనిచేస్తున్న సూపర్వైజర్ బత్తయ్యను హెల్త్ ఆఫీసర్ చెంప మీద ఎనిమిది సార్లు కొట్టడమే కాకుండా డ్యూటీ నుండి తొలగించడాన్ని సిఐటియు ఖండించింది. టీటీడీ లాంటి ధార్మిక సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు సూపర్వైజర్‌ను కొట్టిన హెల్త్ అధికారిపై చర్యలు తీసుకోవాలని, వెంటనే బదిలీ చేయాలని సిఐటియు నేత టి .సుబ్రమణ్యం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. డిప్యూటేషన్ పై వచ్చిన హెల్త్ అధికారి తాను డాక్టరే కాదు, రౌడీని అంటూ కొట్టడం ఏంటని ప్రశ్నించారు. ఇప్పటికే అనేకమంది సూపర్వైజర్ల ఐడి కార్డులు బలవంతంగా లాక్కొని డ్యూటీ నుండి తొలగించాడని తెలిపారు. హెల్త్ కార్మికులను చాలా అవమానకరంగా మాట్లాడడం, బెదిరించడం, విధులు నుండి తొలగిస్తానని నిరంకుశ ధోరణితో కార్మికుల పట్ల వ్యవహరిస్తున్నాడని అన్నారు. ఇటువంటి అధికారి వల్ల టీటీడీ ప్రతిష్ట దెబ్బతింటుందని అన్నారు. కొట్టే అధికారం ఎవరిచ్చారని, వెంటనే హెల్త్ అధికారి ప్రవర్తనపై టీటీడీ యాజమాన్యం స్పందించాలని డిమాండ్ చేశారు. టిటిడి యాజమాన్యం చర్యలు తీసుకోకపోతే ఆందోళన తప్పదని అన్నారు. జరిగిన తప్పు జరగలేదని చెప్పండి అని కొంతమంది బెదిరిస్తున్నారని పేర్కొన్నారు. ఏ అధికారైన కార్మికులను బెదిరిస్తే జరిగే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని, అమాయకులై కార్మికుల జీవితాలతో ఆడుకోవద్దని టి సుబ్రమణ్యం హెచ్చరించారు.

అపార్ ఐడి, అకడమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్స్‌పై కార్యశాల

ప్రజాశక్తి - క్యాంపస్

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో వర్సిటీ రాష్ట్ర ఉన్నత విద్య కౌన్సిల్, కేంద్ర ఎలక్ట్రానిక్, సమాచార శాఖ మంత్రిత్వ శాఖ యొక్క డిజిటల్ ఇండియా కార్పొరేషన్ లోని ఎన్ఏడి డిజి లాకర్ సంయుక్తంగా అకడమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్, అపార్ ఐడి సృష్టి, నిర్వహణ పై ఒక్కరోజు కార్యశాలను వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య మాదాల భూపతి నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ విద్యా విధానం 2020 ప్రకారం అకాడమీ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్ నందు ప్రతి విద్యార్థికి అపార్ ఐడిని సష్టించాలని అన్నారు. ఇందులో విద్యార్థుల సాధించిన క్రెడిట్స్, మార్కుల జాబితా, డిగ్రీ పట్టాలు డిజిటల్ రూపంలో విద్య సంస్థలు ద్వారా నిల్వ ఉంచాలన్నారు. ఇందు కొరకు విద్యార్థులు ఆధార్ కార్డు ద్వారా వారి ఐడిని సష్టించాలన్నారు. ఈ కార్యక్రమంలో మరో అతిథి డిజిటల్ ఇండియా జాతీయ కోఆర్డినేటర్ గౌరవ్ కరే మాట్లాడుతూ ప్రతి వర్సిటీ దీనిని బాధ్యతగా నిర్వహించాలన్నారు. డిజిటల్ ఇండియా కార్పొరేషన్ జోనల్ కోఆర్డినేటర్ రవి పాండే మాట్లాడుతూ ప్రతి విద్యార్థి అపార్ ఐడిని వారి ఆధార్ కార్డు ఉపయోగించి ప్రారంభించాలన్నారు. దీనిపై పాల్గొన్న వారందరికీ ఆయన శిక్షణను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ సిడిసి డీన్ ఆచార్య ఎన్ సి రాయుడు, కార్యక్రమ నిర్వాహకులు ఆచార్య అఖిల స్వతంత్ర, డాక్టర్ అరుణ జ్యోతి పాల్గొన్నారు.

తిరుపతి హోటల్స్, రెస్టారెంట్‌లలో తనిఖీలు

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

తిరుపతి జిల్లా సమాచార కేంద్రం, ఆహార భద్రత పరిరక్షణ అధికారులు కేటీ రోడ్ లోని హోటళ్లను తనిఖీ చేశారు. కొన్ని హోటళ్లలో విక్రయించే బిర్యానీ, గోబీ నూడిల్స్, చికెన్‌తో తయారు చేసిన వంటకాలలో ఆకర్షనీయంగా ఉండటానికి నిషేధిత రంగులు, చైనా సాల్ట్ వంటివి వాడుతున్నారన్నారు. ఫ్రిజ్‌లో ఉంచిన కుళ్లిన మాంసం, బూజు పట్టిన మాంసం ఉండటం, వినియోగదారులు కోరినపుడు అప్పటికప్పుడు వేడిచేసి ఇస్తున్నారని గుర్తించారు. అపరిశుభ్రంగా ఉన్న వంటశాలలను గుర్తించి కేసులు నమోదు చేస్తున్నట్లు తిరుపతి ఆహార భద్రత పరిరక్షణ అధికారి మద్దిలేటి, జిల్లా వినియోగదారుల సంఘం అధ్యక్షులు పి.రాజారెడ్డి తెలిపారు. హోటళ్ల యజమానులు లాభాపేక్షతో కాకుండా నైతిక విలువలు పాటించాలని, నాణ్యత పాటించాలన్నారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడొద్దని హెచ్చరించారు. నిషేధిత రంగులు, రసాయనాలు, నిల్వ ఉంచిన, కుళ్ళిన ఆహార పదార్థాలు విక్రయిస్తే ఆహార భద్రత ప్రమాణాల చట్టం 2006 ప్రకారం లక్ష రూపాయల నుండి ఐదు లక్షల వరకు జరిమానాతో పాటు కఠినమైన ఆరు నెలలు జైలు శిక్ష ఉంటుందని యాజమాన్యాన్ని హెచ్చరించారు.

షేక్ షరీఫ్‌కు పదవి ఇవ్వడంపై హర్షం

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

మాజీ శాసనమండలి ఛైర్మన్ షేక్ షరీఫ్‌కు రాష్ట్ర మైనార్టీ విభాగాల సలహాదారులుగా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు టిడిపి రాష్ట్ర కార్యనిర్వాక మైనారిటీ కార్యదర్శి కార్యదర్శి మహబూబ్ బాషా ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. షేక్ షరీఫ్ మైనార్టీల అభ్యున్నతికి, పార్టీ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు.

జాతీయ రగ్బీ పోటీలకు చాముండేశ్వరి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి రూరల్

మండలంలోని వెల్లంపాడు ఉన్నత పాఠశాల విద్యార్థిని చాముండేశ్వరి అండర్-14 రగ్బీ ఆటలో జాతీయస్థాయికి ఎంపికైంది. ఈనెల 9,10వ తేదీలలో కడప జిల్లా కమలాపురం వేదికగా నిర్వహించిన అండర్-14 రగ్బీ రాష్ట్ర స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచింది. దీంతో చాముండేశ్వరిని రాష్ట్రం తరఫున జాతీయ పోటీలకు ఎంపిక చేశారు.

అకౌంటింగ్ రంగంలో ఉద్యోగాలు అధికం

విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న దేవకి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : వ్యాపారంలో పునరావృతమయ్యే లోపాలను నివారించడానికి, పార దర్శ కతను ఉత్పాదకతను పెంచ డానికి అకౌంట్స్ చాలా అవసరమని, ఈ రంగంలో ఉద్యోగావకాశాలు అధికంగా వున్నాయని వాణిజ్య శాస్త్ర విభాగం అధ్యక్షులు ఎ దేవకి అన్నారు. ప్రభుత్వ డిగ్రీ, కళాశాల, పుత్తూరు వాణిజ్యశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 'అంతర్జాతీయ అకౌంటింగ్ దినోత్సవం' మంగళ వారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎ దేవకి మాట్లాడుతూ విద్యార్థులు అకౌంటింగ్‌లో పట్టు సాధిస్తే అపారమైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. అకౌంటింగ్ అభివృద్ధి చెందుతున్న రంగమని, ఆర్థిక నిర్వహణలో విజయం సాధించడానికి తోడ్పడుతుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టరు వి వాసవి, డాక్టరు జి తిరుమలయ్య, డాక్టరు జి గంగయ్య, కె శ్రీనివాసులు, లక్ష్మీబాయి, జ్యోతి, నాగరాజ్, విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పట్టణంలోని ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో గూడూరు పట్టణంలోని ఓం సాయిరాం చారిటీస్ వృద్ధాశ్రమం లో మంగళవారం కార్తీక మాస విశిష్టతను పురస్కరించుకొని వల్లెంకొండ సురేష్ దంపతుల సహకారంతో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ వృద్ధులకు అన్నదానం చేయడం చాలా సంతోషంగా వుందన్నారు. ప్రతి ఒక్కరూ సేవా దృక్పథం పెంపొందించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ జి చంద్రశేఖర్, రాము, కెఆర్‌ఎం, కోట వెంకటేశ్వర్లు, సర్విశెట్టి నాగరాజు, నాగేంద్ర , కళ్యాణి పాల్గొన్నారు.

వీరభద్ర స్వామి ఆలయంలో..

గూడూరు పట్టణంలోని త్యాగరాజ వీధిలోని శ్రీ కళ్యాణ వీరభద్ర స్వామి ఆలయంలో మంగళవారం స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భారీ అన్నదానం చేశారు. మారంరెడ్డి వెంకటలక్ష్మి నారాయణ జ్ఞాపకార్థం వారి కుమారుడు శ్రీహరిరెడ్డి, రత్నమ్మ దంపతుల సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

28 మంది ఉద్యోగాలకు ఎంపిక

ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పుత్తూరులోని సిద్ధార్థ డిగ్రీ కాలేజ్ లో ఈ కళాశాల ఛైర్మన్ ఎం సురేందర్ రాజు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ప్లేస్మెంట్ డ్రైవ్ లో 28 మంది ఉద్యోగాలు సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఫస్ట్ సోర్స్ సొల్యూషన్స్ లిమిటెడ్ కంపెనీ హెచ్ఆర్ సుమిత్ జాన్, అనిల్ కుమార్, ప్రిన్సిపాల్ ఎన్ లోకనాథం రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఆర్ పురుషోత్తం రాజు పాల్గొన్నారు.

నానికీకు డాక్టరేట్

ప్రజాశక్తి - క్యాంపస్: శ్రీ పద్మావతి మహిళా వర్సిటీ విద్యా విభాగం పరిశోధక విద్యార్థిని బి నానికీకు వర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసిందని వర్సిటీ డీన్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఆచార్య జీవనజ్యోతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యా విభాగం ఆచార్యులు సునీత బాయ్ మార్గదర్శకత్వంలో 'యాంక్సైటీ అండ్ అకాడమిక్ స్ట్రెస్ ఆన్ రిలేషన్ అండ్ అకాడమిక్ అచీవ్‌మెంట్ ఆఫ్ సెకండరీ స్కూల్ స్టూడెంట్స్' అనే అంశంపై పరిశోధన సమర్పించినందుకు ఆమెకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు వెల్లడించారు. నానికీ పలు జాతీయ, అంతర్జాతీయ పరిశోధన జర్నల్స్‌లో అనేక పరిశోధన పత్రాలను ప్రచురించారు. అనేక జాతీయ, అంతర్జాతీయ సదస్సులలో పాల్గొని అనేక పరిశోధనా పత్రాలను సమర్పించారు. బి నానికీ కి డాక్టరేట్ రావడం పట్ల పలువురు ఆచార్యులు, పరిశోధకులు, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

పంట సాగుపై అవగాహన

ప్రజాశక్తి -తిరుపతి డెస్క్: నారాయణవనం మండల వ్యవసాయశాఖ అధికారిణి సుజాతని ఆరణ్యం కండ్రిగ, వెత్తలతడుకు రైతులకు పొలం పిలుస్తోందని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భం గా పంట సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం వరి నూతన వృద్ధి కారణంగా లభి, వేరుశనగ విత్తనాలు వేయాలనుకున్న రైతులు తొందరపడి పంట విత్తనాలు వేయకూడదని, తగిన తేమ ఉన్నప్పుడే విత్తుకోవాలని సూచించారు. విత్తనాలు వేయాలనుకున్న వారు ఖచ్చితంగా విత్తన శుద్ధి చేసి విత్తుకోవాలని సూచించారు. వేరుశనగ, కాండం కుళ్లు, మొవ్వ కుళ్లు తెగుళ్లు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రైతు పంట వేరుశనగను ప్రభుత్వం ద్వారా కనీస మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు చర్యలు చేపడతామన్నారు. డ్రమ్ సీడర్, స్ప్రేయర్, టార్పాలిన్ షీట్లు సబ్సిడీపై ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ కుమార్, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బాల కార్మికుల నిర్మూలనకు తనిఖీ

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : బాల కార్మికుల నిర్మూలనకు పాన్ ఇండియా రెస్క్యూ పునరావాస కార్యక్రమం భాగంగా పుత్తూరు కార్మిక శాఖ అధికారి హేమావతి ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలో తిరుపతి రోడ్డు, బజారు వీధి షాపుల్లో మంగళవారం తనిఖీలు నిర్వహించారు. ఇద్దరు బాల కార్మికులను గుర్తించారు. షాపు యజమానులతో మాట్లాడుతూ 14 సంవత్సరాలు లోపు ఉన్న వారిని పనిలోకి పెట్టు కుంటే చట్టపరమైన నేరమవుతుందని, 14 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల లోపుడిన వారికి కూడా జరిమానా విధిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి కార్మిక శాఖ అధికారి శ్రీమన్నారాయణ, ప్రవీణ్ కుమార్, రాజయ్య, కోర్టు సిబ్బంది, కార్మిక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

వివాదాస్పద భూములను సర్వే చేయాలి: సిపిఎం

ప్రజాశక్తి- కెవిబిపురం: కెవిబిపురం మండలంలోని కలతూరు దళిత ప్రజలకు జాయింట్ సర్వే నిర్వహించాలని సిపిఎం సత్యవేడు నియోజకవర్గ ఇన్‌ఛార్జి దాసరి జనార్దన్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని అతి పెద్ద దళితవాడైన కలతూరు దళితులు కూలి నాలి చేసుకుని గ్రామం సమీపంలో ఉన్న ఫారెస్ట్ ల్యాండ్ కు ఆనుకొని ఉన్న 100 ఎకరాల్లో సుమారు 150 మంది దళిత గిరిజనులు రెవెన్యూ ల్యాండ్ లో చెట్లు పుట్ట కొట్టుకుని సాగు చేసుకుంటూ జీవనం గడుపుతున్నారని ఫారెస్ట్ అధికారులు ఈ భూమి అంతా ఫారెస్ట్ కు చెందుతుందని ఇక్కడ ఎవరూ సాగు చేయకూడదని చెప్పడంతో తీవ్ర ఇబ్బంది లకు గురవుతున్నారని వెంటనే అధికారులు స్పందించి జాయింట్ సర్వే నిర్వహించి పేద రైతులకు న్యాయం చేయాలని కోరారు. రాష్ట్రంలో అనేక సంవత్సరాలుగా యసి, ఎస్టీ, బిసి , ఆదివాసీలు భూమిలేని వ్యవసాయ కూలీలు పోడుభూములు, అటవీ పోరంబోకు భూములు, ప్రభుత్వం భూములు సాగు చేసుకుంటున్న ప్రతి చోటా ఇదే తంతు నడుస్తోందని వెంటనే పరిష్కరం చూపాలని కోరారు.

అత్యాచారం కేసులో యువకుడికి 20 ఏళ్లు జైలు, జరిమానా

ప్రజాశక్తి- చిల్లకూరు: ఓ బాలికపై లైంగిక దాడికి పాల్పడిన యువకుడు మస్తాన్‌బాబుకు 20 ఏళ్లు జైలు, 23 వేల రూపాయల జరిమానా విధిస్తూ నెల్లూరు పోక్సో కోర్టు జడ్జి ఎస్ సుమ మంగళవారం తీర్పు ఇచ్చారు. 2021వ సంవత్సరంలో తిరుపతి జిల్లా చిల్లకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో 13 ఏళ్ల బాలికపై అత్యాచారం జరిగినట్లు అందిన ఫిర్యాదుపై చిల్లకూరు పోలీసులు వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. అప్పటి గూడూరు రూరల్ సీఐ శ్రీనివాసరెడ్డి కేసు దర్యాప్తు చేసి కోర్టులో చార్జి షీటును దాఖలు చేశారు. ఈ కేసు దర్యాప్తులో తిరుపతి జిల్లా చిల్లకూరు మండలం, భూధనం గ్రామానికి చెందిన మస్తానయ్య కుమారుడు కె మస్తాన్ బాబు (22) అదే గ్రామానికి చెందిన 13 ఏళ్ల బాలిక బహిర్భూమికి వెళుతున్నప్పుడు బాలికపై లైంగిక దాడి చేసి, అఘాయిత్యానికి పాల్పడినట్లు నిర్ధారణ అయ్యింది. ఈ మేరకు పోలీసులు తగిన సాక్ష్యాధారాలు సమర్పించడంతో నెల్లూరు పోక్సో కోర్టు జడ్జి ఎస్. సుమ నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, 23 వేల రూపాయల జరిమానా విధిస్తూ మంగళవారం తీర్పు ఇచ్చారు. ఈ కేసు దర్యాప్తు, సాక్ష్యాధారాలు కోర్టు వారికి సమర్పించిన అధికారి శ్రీనివాస రెడ్డిని, బాధ్యతాయుతంగా కేసును కోర్టులో వాదించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ శైలజా రెడ్డిని ఎస్పీ సుబ్బరాయుడు ప్రత్యేకంగా అభినందించారు. కేసు నిరూపణకు విశేష కృషి చేసిన చిల్లకూరు ఎస్ఐ సురేష్ బాబు, ఏఎస్ఐ అమ్ముతవల్లి, కోర్టు లైసెన్ ఆఫీసర్ హెడ్ కానిస్టేబుల్ భాస్కర్, పోలీస్ స్టేషన్ సిబ్బంది, కోర్ట్ మానిటరింగ్ సిస్టం సీఐ వెంకటప్ప, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

గ్రామాల అభివృద్ధికి కృషి చేయండి: జెడ్‌పీ సీఈవో

మాట్లాడుతున్న జెడ్‌పీ సీఈవో రామ్మోహన్‌రావు

ప్రజాశక్తి - గూడూరు టౌన్: గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని జెడ్‌పీ సీఈవో రామ్మోహన్‌రావు పేర్కొన్నారు. గూడూరు ఎంపిడివో కార్యాలయంలో గ్రామ సర్పంచ్‌లకు , పంచాయతీ కార్యదర్శులకు ఓరియంటేషన్ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జెడ్‌పీ సీఈవో రామ్మోహన్‌రావు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు. సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు పరస్పర అవగాహనకు వచ్చి ప్రణాళికలు తయారు చేసుకొని గ్రామాల్లో మంజూరైన నిధులను సక్రమంగా వినియోగించి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అనంతరం పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో మధుసూదన్ రావు, డిఎల్‌పిఓ వెంకటరమణ , గ్రామ సర్పంచ్‌లు , కార్యదర్శులు పాల్గొన్నారు.

రోడ్డుపై వర్షపునీరు తొలగింపు

ప్రజాశక్తి -కోట: కోట మండలంలోని విద్యానగర్ ఇన్వర్టర్ మురళి షాప్ నుండి ఎమ్ఎస్ఆర్ టైల్స్ షాప్ వరకు వున్న ఆర్అండ్‌బి రోడ్డు పై అత్యధికంగా వర్షపు నీరు చేరడంతో వాహన చోదకులు రాకపోకలకు ఇబ్బందిగా మారింది. దీంతో స్థానికులు చెందోడు పంచాయతీ సర్పంచ్ దేవారెడ్డి మాధవి భర్త, సీనియర్ వైసీపీ నాయకులు దేవారెడ్డి నాగూర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. తక్షణమే స్పందించిన ఆయన సంబంధిత ఆర్ అండ్‌బి అధికారులకు తెలిపారు. అనంతరం ఆర్అండ్‌బి ఈ ఈ రామాంజనేయులు ఆదేశాల మేరకు డిఈ చంద్రశేఖర్ రెడ్డి, జేఈ యోహాన్‌లు ఆధ్వర్యంలో ఆర్అండ్‌బి సిబ్బంది ద్వారా జేసీబీ సాయంతో గూడలి, విద్యానగర్, పలు చోట్ల రోడ్డుపై నిలిచి ఉన్న వర్షపు నీటిని చిన్న కాలువను తవ్వి రోడ్డుపై వర్షపు నీరు నిల్వ లేకుండా డ్రైనేజీలోకి తరలించారు. సమస్య పరిష్కారం కావడంతో వాహన చోదకులు ఆనందం వ్యక్తం చేశారు.

డిఎస్‌సి పరీక్షలకు ఉచిత శిక్షణ

ప్రజాశక్తి -రామచంద్రాపురం: ఆంధ్రప్రదేశ్ బీసీ స్టడీ సర్కిల్, తిరుపతిలో డిఎస్‌సి పరీక్షలకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు తిరుపతి జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి చంద్రశేఖర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణకు బిసి, ఎస్‌సి, ఇడబ్ల్యుఎస్ సామాజిక వర్గాలకు చెందిన 200 మంది అభ్యర్థులకు 60 రోజుల పాటు ఉచిత శిక్షణతో పాటు స్టైఫండ్, స్టడీ మెటీరియల్ అందిస్తామని తెలిపారు. డిఎస్‌సి ఉచిత శిక్షణ 220 మందికి బిసి, ఎస్‌సి, ఎస్‌టిలు 2 వందల మందికి, , ఈబిసి, ఈడబ్ల్యుఎస్‌కు చెందిన 20 మందికి 16వ తేదీ నుండి 60 రోజుల పాటు శిక్షణ ప్రారంభ మవుతుందన్నారు. ఇదివరకు టెట్ క్వాలిఫై అయిన అభ్యర్థులు తమ బయోడేటాతో పాటు బిఇడి (ప్రొవిజనల్, డిఇడి ప్రొవిజనల్ సర్టిఫికెట్), 10 వతరగతి, ఇంటర్, డిగ్రీ మార్కులిస్టులు, కుల ధృవీకరణ, ఆదాయ ధృవీకరణ పత్రం (తల్లిదండ్రుల వార్షిక ఆదాయం 2లక్షల లోపు మాత్రమే వుండాలని సూచించారు. ఆధార్, బ్యాంక్ పాస్ బుక్, 3 పాస్‌పోర్టు సైజ్ ఫొటోలు జతపరచి డిఎస్‌సి అభ్యర్థులు ఈ నెల 14వ తేదీ సాయంకాలం 5 గంటల లోపు ఆంధ్రప్రదేశ్ బిసిస్టడీ సర్కిల్ 4-171/2 మొదటి క్రాస్, శ్రీకృష్ణ నగర్, ముత్యాల రెడ్డి పల్లి, తిరుపతి చిరునామాకు దరఖాస్తులు అందించాలన్నారు. మరిన్ని వివరాలకు నేరుగా కార్యాలయంలో కాని, 94414 56039, 99850 22254, 9346221553 ఫోన్ నెంబరులను సంప్రదించాలన్నారు.

అధిక ఫీజులు వసూలు చేసే లా కాలేజీలపై చర్యలు తీసుకోండి

రిజిస్ట్రారుకు వినతిపత్రం అందిస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

ప్రజాశక్తి - క్యాంపస్ : ఎస్‌వియూ పరిధిలో అధిక ఫీజులను వసూలు చేస్తున్న న్యాయ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని అఖిలపక్ష విద్యార్థి సంఘం నేతలు రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడుకి మంగళవారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆ సంఘం నేతలు మల్లికార్జున, శివశంకర్, విజయ్‌లు మాట్లాడుతూ ఎస్‌వియూ పరిధిలో వున్న కేకేసి, ఆర్ కే యం న్యాయ కళాశాలలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మొదటి విడత కౌన్సెలింగ్‌లో విద్యార్థుల నుండి అత్యధిక ఫీజులు వసూలు చేశారని ఆరోపించారు. లాసెట్ అలాట్మెంట్ కాపీలో రూ.14,500 వచ్చి, జీరో ఫీజు చూపించినా ఒక్కొక్క విద్యార్థి నుండి రూ.30 వేలు నుండి రూ.40 వేలు ఒకేసారి వసూలు చేశారన్నారు. విద్యార్థులకు ఫ్రీ సీటు వచ్చినా చేర్చుకోలేదని, దీని వల్ల చాలా మంది నిరుపేద విద్యార్థులు న్యాయ విద్యకు దూరమయ్యారన్నారు. ఈ కళాశాలలోని సీట్లను పిఆర్ఓల ద్వారా తమిళనాడు, కర్ణాటక విద్యార్థులకు లక్షలాది రూపాయలకు అమ్ముకొని న్యాయ విద్యను భ్రష్టు పటిస్తున్నారని పేర్కొన్నారు. ఆ న్యాయ కళాశాలపై కఠిన చర్యలు తీసుకుని 2వ విడత లా కౌన్సెలింగ్ వెబ్ ఆప్షన్ నుండి ఆ లా కళాశాలను తొలగించాలని కోరుతున్నామన్నారు. లేని పక్షంలో అఖిలపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పరిపాలన భవనాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ నాయకులు బాలాజీ నాయక్,అశోక్, వెంకటాద్రి, బజారంజి పాల్గొన్నారు.

నాగరాణికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ప్రదానం

పలువురి ప్రశంసలు

ముఖ్యమంత్రి చేతులు మీదుగా అవార్డు అందుకుంటున్న నాగరాణి

ప్రజాశక్తి-చిన్నగొట్టిగల్లు: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకురాలు గుండ్లూరు నాగరాణి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. సోమవారం విజయవాడలో నిర్వ హించిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రదానోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందు కున్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆమెను శాలువాతో సత్కరించి మెమెంటోతో సత్కరించారు. ఆమె 2012 ఎపిపిఎస్‌సి ద్వారా అధ్యాపకురాలిగా ఎంపిక య్యారు. మొదట తంబళ్లపల్లి కళాశాలలో రాజనీతిశాస్త్ర అధ్యాపకురాలిగా తన ప్రస్థానాన్ని ప్రారంభించారు. అటు తర్వాత 2021లో చిన్నగొట్టిగల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు బదిలీపై వచ్చారు. చిన్నగొట్టిగల్లు కళాశాల ప్రిన్సిపాల్ తిరుపతి జిల్లా విద్యాశాఖలో కూడా విధులు నిర్వహిస్తుండడంతో ఆమె ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్‌గా విధుల్లో కొనసాగుతున్నారు. ఆనాటి నుంచి కళాశాల అభివృద్ధిపై దృష్టి సారిం చారు. మొదట కళాశాల పైకప్పు శిథిలావస్థలో వుండడం వర్షానికి తడుస్తుం డడంతో దాత, పారిశ్రామికవేత్త వలసారెడ్డి శివప్రసాద్ రెడ్డికి కాలేజి పరిస్థితిని వివరించి ఆయన నుండి పది లక్షల రూపాయలు నిధులు సేకరించి పైకప్పును ఆధునీకరించారు. రూ.రెండు కోట్ల నిధుల తో అన్ని హంగులతో పక్కా బిల్డింగ్ నిర్మాణా నికి రెండు కోట్ల పదిలక్షల రూపాయలు ఇచ్చేందుకు అంగీ కరించే విధంగా విశేష కృషిచేసి తిరిగి శివప్రసా దరెడ్డిని ఒప్పించ డంలో సఫలీకృతమ య్యారు. ప్రస్తుతం పక్కా భవనం అన్ని హంగులతో ప్రారంభానికి సిద్ధమైంది. ప్రతినిత్యం విద్యార్థులతో మమేకమై సమీక్షించి వారిని మెరుగు పరిచి పలుపోటీ పరీక్షలకు సిద్ధంచేసి సఫలీకృతుల్ని చేయడంతో అనేకమంది ఉద్యోగాలు పొందారు. తరచూ పిల్లల తల్లిదండ్రు లతో సమావేశాలు ఏర్పాటు చేసి కళాశాలలో పిల్లల పట్ల తీసుకుంటున్న కార్యక్రమాలను వివరించి తల్లిదండ్రుల బాధ్యతను తెలిపి పిల్లలను క్రమశిక్షణతో మెలిగే విధంగా తీర్చిదిద్ది అందరి మన్ననలు పొందారు. వృత్తి పట్ల అంకిత భావం, నిబద్ధత వున్న ఆమె ఈ అవార్డు అందుకోవడం పట్ల తోటి అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

ఎస్‌వియూ యూత్ ఫెస్టివల్ విజయవంతంపై హర్షం

మాట్లాడుతున్న ఎస్‌వియూ విసి అప్పారావు

ప్రజాశక్తి - క్యాంపస్: శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో కల్చరల్ కోఆర్డినేటర్ డాక్టర్ పత్తిపాటి వివేక్ ఆధ్వర్యంలో వర్సిటీలో నిర్వహించిన ఐకానిక్ కల్చరల్ సాంస్కృతిక పోటీ 'యువతరంగ్-24' విజయవంతమైందని వర్సిటీ విసి ఆచార్య సిహెచ్ అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య మాదాల భూపతి నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఎలాంటి ఆటంకాలు లేకుండా విజయ వంతమైనందుకు టీవీ, పత్రిక ప్రతినిధులకు, పోలీస్ శాఖకు, వర్సిటీ విద్యార్థినివిద్యార్థులకు, పరిశోధకులకు, అధ్యాపకులకు, బోధనేతర సిబ్బందికి వారు మంగళవారం ప్రత్యేక అభినందనలు తెలిపారు. వారు మాట్లాడుతూ నిరంతరం చదువుల ఒత్తిడిలో ఉన్న విద్యార్థులకు ఈ అంతర్ డిగ్రీ కళాశాల యువతరంగ్ యువజన ఉత్సవాలు విద్యార్థుల మానసిక , శారీరక అభివృద్ధికి ఎంతో తోడ్పడ్డా యన్నారు. మూడు రోజులు నిర్వహించిన ఈ యువతరంగ్ ఉత్సవాలు విద్యార్థులు, సిబ్బందిలో ఎంతో ఉత్సాహం నింపిందన్నారు. డైరెక్టరేట్ ఆఫ్ కల్చరల్ స్టూడెంట్ అఫైర్స్ డైరెక్టర్ ఆచార్య బివి మురళీధర్ మాట్లాడుతూ ఎస్‌వియు ఉన్నతాధికారుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా ఎలాంటి లోపాలు లేకుండా సంపూర్ణంగా పూర్తి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో 40 డిగ్రీ కళాశాలకు పైగా విద్యార్థులు వివిధ అంశాల్లో పాల్గొని విజేతలుగా నిలిచారని పేర్కొన్నారు. గెలిచిన వారందరూ రాబోయే దక్షిణ ప్రాంత యూత్ ఫెస్టివల్ లో ఎస్‌వియూ తరఫున పాల్గొంటారని అక్కడా విజయం సాధిస్తే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పత్తిపాటి వివేక్, డాక్టర్ హరికృష్ణ పాకనాటి, డాక్టర్ కళ్యాణ్, డాక్టర్ శరత్ బాబు, డాక్టర్ ఆదిశేషయ్య, డాక్టర్ సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు.

క్రైం న్యూస్

13 మంది ఎర్రచందనం స్మగ్లర్లు అరెస్ట్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): శేషాచలం అటవీ పరిధి చిత్తూరు జిల్లా కల్లూరు సమీపంలోని అడవిలోకి ప్రవేశిస్తున్న 13 మంది ఎర్రచందనం స్మగ్లర్లను అదుపులోకి తీసుకొని వారి నుంచి గొడ్డళ్లు, రంపాలు, రెండు ఆటోలు, ఒక మోటారు సైకిల్‌ను టాస్క్ ఫోర్సు పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్‌పి జి బాలిరెడ్డి తెలిపారు. టాస్క్ ఫోర్సు ఉన్నతాధికారుల ఆదేశాలతో డిఎస్‌పి జి బాలిరెడ్డి మార్గనిర్దేశకంలో ఆర్ఐ(ఆపరేషన్స్) కె సురేష్ కుమార్ రెడ్డికి చెందిన ఆర్ఎస్ఐలు లింగాధర్, విశ్వనాథ్, స్థానిక అటవీ శాఖ ఎఫ్ బీఓ శ్రీదేవిల బృందం చిత్తూరు జిల్లా ఐరాల అటవీ ప్రాంతానికి సోమవారం చేరుకుని పరిశీలించారన్నారు. నిషేధిత అటవీ ప్రాంతం వద్ద అడవిలోకి చొరబడేందుకు రెండు ఆటోలు, ఒక మోటారు సైకిల్ పై కొంత మంది వ్యక్తులు దిగారని, వారిని టాస్క్ ఫోర్సు సిబ్బంది చుట్టుముట్టడంతో కొందరు పారిపోయారని 13 మందిని పట్టుకున్నామని తెలిపారు. వారి నుంచి 4 పిడిలేని ఇనుప గొడ్డళ్లు, బారిస, రంపపు చుట్టలు స్వాధీనం చేసుకున్నామన్నారు. వారిలో 10 మంది తమిళనాడు తిరువన్నామలై జిల్లాకు చెందిన వారు, ఒకరు కల్లకరుచ్చి జిల్లాకు చెందిన వారు, మరో ఇద్దరు చిత్తూరు పట్టణానికి చెందిన వ్యక్తులుగా గుర్తించామన్నారు. వీరిని తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ కు తరలించామని తెలిపారు. సీఐ సురేష్ కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారని అధికారులు తెలిపారు.

రాష్ట్ర వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్‌గా సి షణ్ముగంరెడ్డి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పుత్తూరు మున్సిపాల్టీకి చెందిన సి షణ్ముగం రెడ్డిని రాష్ట్ర వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్‌గా రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ సిఫారసు మేరకు ఈ పదవి ఆయనను వరించింది. ప్రస్తుతం చిత్తూరు పార్లమెంటరీ బీసీ సెల్ అధ్యక్షుడిగా షణ్ముగం రెడ్డి ఉన్నారు. గతంలో పార్టీ అభివృద్ధికి కృషి చేసినందుకు ప్రభుత్వం గుర్తించి పదవి కేటాయించారు. ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్‌కు షణ్ముగం రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

వృత్యంతర శిక్షణ తనిఖీ

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్: జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి హిందీ నూతన పాఠ్యపుస్తకాలపై హిందీ ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న వృత్యంతర శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖాధికారి కెవిఎన్‌కుమార్ మంగళవారం తనిఖీ చేశారు. నూతన పాఠ్యపుస్తకంలోని కఠిన అంశాలను విద్యార్థులకు సులభంగా బోధించడం వివరించారు. ప్రశ్నాపత్రంలో మార్పులను వివరించి, విద్యార్థుల మార్కుల ఉన్నతికి తగిన సూచనలు, సలహాలను ఉపాధ్యాయులకు తెలిపారు. పదవ తరగతి అన్ని సబ్జెక్టులలో విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి రాష్ట్రంలో జిల్లాను ప్రథమ స్థాయిలో ఉంచాలని ఆదేశించారు. బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనం, విద్యార్థుల హాజరును పరిశీలించారు. పబ్లిక్ పరీక్షలలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా బోధించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భువనేశ్వరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వర్సిటీ దూరవిద్యా పరీక్ష తేదీ పొడిగించండి: జెఏసి

రిజిస్ట్రారుకు వినతిపత్రం అందిస్తున్న జెఏసి

ప్రజాశక్తి - క్యాంపస్ : ఎస్‌వియూ దూరవిద్యా కేంద్రం పరీక్ష తేదీలు మంగళవారం ముగియనున్న సందర్భంగా ఈనెల 20వ తేదీ వరకు పెంచాలని విద్యార్థి సంఘాలు జేఏసీ నాయకులు ఎస్‌వియూ రిజిస్ట్రార్ భూపతి నాయుడుకి వినతిపత్రం ఇచ్చారు. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం దూరవిద్యా కేంద్రం పరీక్ష తేదీలను ఈనెల 20వ వరకు పెంచుతామని రిజిస్ట్రారు సానుకూలంగా స్పందించారు. జేఏసీ నాయకులు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఎస్వీయూకు మంచి గుర్తింపు ఉందని, వర్సిటీ దూరవిద్య కేంద్రం ద్వారా ప్రతి సంవత్సరం వేలాది మంది విద్యార్థులు పరీక్షలు రాసి ఉత్తీర్ణులై వివిధ విభాగాలలో ప్రమోషన్లు పొందుతున్నారన్నారు. చదువుకోవాలని ఆసక్తికరంగా ఉన్న విద్యార్థుల భవిష్యత్, వర్సిటీ ప్రతిష్టను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మన్నం ప్రేమ్ కుమార్, యుగంధర్, అమృత్ తేజ, రూకేష్, సుకుమార్, ముని,నరేష్ వెంగల్ రావు , లిఖిత్, సాయి మురళి , దినేష్, సంపత్ పాల్గొన్నారు.

తిరుమల బస్ సర్వీస్‌లు పునరుద్ధరించండి: ఎమ్మెల్యే

ప్రజాశక్తి - గూడూరు టౌన్: గూడూరు నుండి తిరుమలకు వెళ్లే బస్సు సర్వీసును పునరుద్ధరించాలని కోరుతూ రాష్ట్ర రవాణాశాఖా మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి ని ఆయన ఛాంబర్ లో గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ మంగళవారం కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో గతంలో గూడూరు పట్టణం రైల్వేస్టేషన్ నుండి 14 బస్సులు నేరుగా తిరుమలకు వెళ్లేవని, కానీ గత ప్రభుత్వం నుండి వాటిని నిలిపివేశారని తెలిపారు. గూడూరు పట్టణం జంక్షన్ కావడంతో అన్నిప్రాంతాల వారు ఇక్కడకు వచ్చి నేరుగా తిరుమలకు భక్తులు వెళ్లేవారన్నారు. వాటిని నిలుపుదల చేయడం వల్ల తిరుమలకు వెళ్లే భక్తులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వాటిని తిరిగి పునరుద్దరణ చేయాలని కోరారు. నియోజకవర్గంలో పలు ప్రాంతాలకు బస్సు సర్వీస్ లు లేవని వాటిని కూడా పరిశీలించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన రవాణా శాఖా మంత్రి తిరుమల కు వెళ్లే బస్సులను తిరిగి పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు.

సాగరమాల భూములపై ఆరా

ప్రజాశక్తి -కోట : కోట మండలంలోని పలు గ్రామాల్లో సాగరమాల భూములు కు నష్ట పరిహారం అందజేయడం, కొన్ని భూములు వివాదా స్పదంగా ఉన్న వాటిపై స్థానిక తహశీల్దార్ కటారి జేజేరావు, వాకాడు తహశీల్దార్ రామయ్య మంగళవారం క్షుణ్ణంగా ఆరా తీశారు. ఈ సందర్భంగా మంగళవారం ఊనుగుంటపాలెం, రుద్రవరం గ్రామాల్లోని సంబంధిత రైతుల తో మాట్లాడి చిన్నపాటి సమస్యలు ఉన్నప్పటికి త్వరలోనే పరిష్కరిస్తామని తహశీల్దారు తెలిపారు.

IN THE COURT OF THE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE OF TIRUPATI

O.S. No. 1046 of 2023 and in IA 250/2023

C. Peddaiah ...**Plaintiff**

Vs.

D. Vasantha Kumari and 2 Others and another ... **Defendants**

To

1) D. Vasantha Kumari, D/o D.Rajanna, D.No. 21-9-105/C, Vijayapuram, Jeevakona, Tirupati, Tirupati District, **2) S.Dushyanthulu,** S/o Late S.Nagaiah, D.No. 21-9-105/A1, Vijayapuram, Jeevakona, Tirupati, Tirupatiu District. **3) Ganta Subramanyam,** S/o Ganta Venkatramaiah, D.No. 7-167, Rajiv Nagar, Raghavendra Nagar, Tirupati, Tirupati District.

SUIT SUMMONS AND NOTICES

Please take notice that the above suit and IA filed by the plaintiff against defendants / Respondents for granting permanent Injunction for the plaint Schedule properties are posted to 04.12.2024 for your apperance either in person or through your advocate. Failing which the above suit will be decided exparte. (By the order of the Court).

MATTA PURUSHOTHAM REDDY
Advocate for Plaintiff

IN THE COURT OF THE ADDITIONAL SENIOR CIVIL JUDGE OF TIRUPATI

E.P. No. 71 of 2017
OS No. 48/2004

N. Niranjan Murthy ...**Petitioner / Plaintiff**

Vs.

Dr. P. Reddappa(Died) and another ... **Respondents / Defandants**

To

JDR 2) P.Prasad S/o Late Dr. P. Reddappa Residing at Flat No.10, A1 Apartments, 1st Street, Ramachandra Nagar, K.T.Road, Tirupati. Tirupati District.

RULE 22 NOTICE J.DR.2

Please take notice that the above EP filed by the Decree holder against J.Dr./Respondent are posted to 27.11.2024 for your appearance either in person or through your advocate. Failing which the above E.P. will be decided exparte. (By the order of the Court)

MATTA PURUSHOTHAM REDDY
Advocate for Decree Holder

గిరిజన గ్రామాలపై శ్రీనివాసన్ సర్వీసెస్ ట్రస్ట్ దృష్టి

70 గ్రామాలలో కమ్యూనిటీ ఆధారిత అభివృద్ధి

పరిశుద్ధ నీటిని అందిస్తున్న ఎస్ఎస్‌టి

ప్రజాశక్తి- వెంకటగిరి: టీవీఎస్ మోటర్ కంపెనీ, సుందరం-క్లేటన్ లిమిటెడ్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) విభాగం శ్రీనివాసన్ సర్వీసెస్ ట్రస్ట్ (ఎస్ఎస్‌టి), దాని 28 సంవత్సరాల గ్రామీణ సాధికారత కార్యక్రమాలు అందించిన ప్రోత్సాహంతో, ఎస్ఎస్‌టి విధానం కమ్యూనిటీ భాగస్వామ్యాన్ని, అనుసంధానితతో పాటు స్థిరమైన అభివృద్ధి సాధనకు స్థానిక సమాజం సాధికారత తీసుకునేలా ప్రోత్సహిస్తోంది.

70 గ్రామాలలో కమ్యూనిటీ ఆధారిత అభివృద్ధి

2011 నుండి, ఎస్ఎస్‌టి వెంకటగిరిలోని 70 గ్రామాలతో సన్నిహితంగా పని చేస్తోంది. సామాజిక-ఆర్థిక పరిస్థితు లను మెరుగు పరచడం, అవసరమైన మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయటమే లక్ష్యంగా ప్రభావవంతమైన కార్యక్రమాలను అమలు చేస్తోంది. ఎస్ ఎస్‌టి సమగ్ర నమూనాలు ఆరోగ్య సంరక్షణ, విద్య, వ్యవసాయం, నీటి సంరక్షణ, పారిశుధ్యం అవసరాలను కల్పించడంతో పాటు సానుకూల మార్పును తీసుకురావడానికి ప్రభుత్వం, స్థానిక వాటాదారులతో భాగస్వామ్యం చేసుకుంటోంది.

రూ.2 కోట్లతో మౌలిక సదుపాయాలు

వెంకటగిరిలో ప్రభుత్వ అంగన్‌వాడీలు, పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలు, పశువైద్యశాలలతో సహా 90కి పైగా ప్రభుత్వ మౌలిక సదుపాయాలను రూ.2 కోట్ల కంటే ఎక్కువ పెట్టుబడితో ఎస్ఎస్‌టి పునరుద్ధరించింది. వ్యవసాయం, పశుపోషణ అవసరాలు తీర్చటంతో పాటుగా, సంవత్సరానికి 200కు పైగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించ డానికి ప్రభుత్వ శాఖలతో ఎస్-ఎస్‌టి కలిసి పని చేస్తోంది. తద్వారా 3 వేల మంది రైతులు ప్రయోజనం పొందుతున్నారు. సాధారణ పశువైద్య శిబిరాలను నిర్వహించటం ద్వారా 15 వేల జంతువులకు ప్రయోజనం చేకూరుస్తోంది. అదనంగా ఎస్ఎస్‌టి మెరుగైన కమ్యూనిటీ ఆరోగ్య సంరక్షణ అవసరాల కోసం ఆరోగ్య కేంద్రాలను పునరుద్ధరించడంతో పాటు 2023-24లో దాదాపు 2 వేల మంది వ్యక్తుల కోసం 90 దంత, కంటి వైద్య శిబిరాలు నిర్వహించింది. నీటి శుద్ధీకరణ వ్యవస్థను అందు బాటులోకి తీసుకొచ్చి గిరిజన కుగ్రామాలకు ఎస్ఎస్‌టి స్వచ్ఛమైన తాగునీటిని అందిస్తోంది.

పర్యావరణ పరిరక్షణకు కృషి

అదనంగా, కైవల్య, గొడ్డేరు నదులలో వ్యర్థాలు, గుర్రపు డెక్కను క్రమం తప్పకుండా తొలగిస్తూ నీటి ప్రవాహానికి, పర్యావరణ వ్యవస్థకు పాటుపడుతోంది. బొప్పాపురం, ఏపిటిఎఫ్ కాలనీ, టీచర్ కాలనీ వంటి కీలక ప్రాంతాలలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను ఎస్ఎస్‌టి అభివృద్ధి చేసింది. పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణ కల్పన, సామాజిక కార్యక్రమాలలో 500 కుటుంబాలకు ప్రభుత్వ ప్రయోజ నాలను అందిస్తోంది. వెంకటగిరి మండలంలో రానున్న మూడేళ్లపాటు గిరిజన తండాల అభివృద్ధిపై ఎస్ఎస్ఈ దృష్టి సారించింది.

సామాజిక అభివృద్ధే లక్ష్యం

ఎస్ఎస్‌టి కార్యకలాపాల గురించి, శ్రీనివాసన్ సర్వీసెస్ ట్రస్ట్ ఛైర్మన్ స్వరణ్ సింగ్ ఐఎఎస్ (ఆర్) మాట్లాడుతూ 'వెంకటగిరి మండలంలో తమ కార్యక్రమాలు అర్థవంతమైన అభివృద్ధిని కలుపుకొని, సమాజ ఆధారితమైనవనే తమ నమ్మకాన్ని నొక్కి చెబుతున్నాయన్నారు. సాధికారత పొందిన వ్యక్తులు తమకు తాము ఉజ్వల భవిష్యత్తును సృష్టించుకోవడంతో పాటు గ్రామీణ సంఘాలు స్వతంత్రంగా అభివృద్ధి చెందే భవిష్యత్తును సైతం తాము ఊహించామన్నారు. వెంకటగిరిని సుస్థిర గ్రామీణాభివృద్ధికి నమూనాగా మార్చడమే తమ లక్ష్యం అన్నారు.

గ్రామాలను అభివృద్ధి చేస్తున్న ఎస్ఎస్‌టి

భావి తరానికి ఉజ్వల భవిష్యత్తు

మొక్కలపాడు గ్రామంలోని అంగన్‌వాడీకి చెందిన శివకుమారి మాట్లాడుతూ 'ఎస్-ఎస్‌టి సహాయానికి ముందు తమ అంగన్‌వాడీ కేంద్రం అడవి పొదలు, పాములతో నిండి ఉండేదని, ఇప్పుడు ఇది టైల్డ్ మార్గం అయ్యిందని, వంటగది, తోటతో సురక్షితమైన, స్వాగతించే ప్రదేశంగా మారిందని, ప్రతిరోజూ ఇక్కడ పిల్లలను స్వాగతించడం తనకు గర్వంగా అనిపిస్తోందన్నారు. ఈ పరివర్తన హాజరును పెంచడమే కాకుండా సంఘంలో నమ్మకాన్ని కలిగించి భావి తరానికి ఉజ్వల భవిష్యత్తును అందిస్తోందన్నారు.

రైతులకు ప్రయోజనకరంగా..

ఖచ్చితమైన రీతిలో వరి నాటడానికి డ్రమ్ సీడర్ల వాడకం వంటి స్థిరమైన వ్యవసాయ పద్ధతులను చేర్చడం ద్వారా, ఎస్ఎస్‌టి స్థానిక రైతులకు కూలీ ఖర్చులను తగ్గించింది. దిగుబడిని మెరుగు పరిచింది. వ్యవసాయాన్ని మరింత సమర్థవంతంగా, తక్కువ వనరులతో కూడుకున్నదిగా మెరుగు పరిచింది.

దిగుబడి పెరిగింది..

డ్రమ్ సీడర్ మాకు వేల రూపాయల ఖర్చులను ఆదా చేసింది.. మా దిగుబడిని పదిశాతం పెంచింది. గతంలో వ్యవసాయం ఎన్నడూ ఇంత ఎక్కువ లాభదాయకంగా భావించలేదు.

- రాధాకృష్ణ, రైతు, పాత్రపల్లి.

ప్రభుత్వ భాగస్వామ్యంతో..

స్థానిక ప్రభుత్వ సంస్థల భాగస్వామ్యంతో, ఎస్సి, ఎస్టిల గ్రామీణాభివృద్ధిలో వెంకటగిరిని నమూనాగా మార్చింది. ఎస్ఎస్ టి తన ప్రయాణాన్ని కొనసాగిస్తూ స్థానిక కమ్యూనిటీల నమూనాగా సాధికారత కల్పనపై దృష్టి సారించింది.